

## బాలల మెరుపులు

ముద్దుముద్దు మాటలచే
మురిపించే పూవ్వులు
నవ్వులతో వికసించే
సన్నజాజీ పూవ్వులు !!

సెంటుమల్లె పూవ్వులాంటి
మెత్తనైన మనసుమీది
గులాబి పూవ్వులాంటి
గుబాలించు ముఖముమీది !!

ముద్దబంతి పూవ్వులాంటి
ముచ్చటలు మీవి
మందార పూవ్వులాంటి
మంచిమాటలు మీవి !!

చామంతి పూవ్వులాంటి
సైగలు మీవి
తీగమల్లె పూవ్వులాంటి
అల్లరిశేష్టలు మీవి !!

గుమ్మడి పూవ్వులాంటి
గుణము మీది
బంతి పూవ్వులాంటి
అందమైనబంధం మీది !!

మీమాటలతో పెద్దల
హృదయాల దోస్తరు
మీశేష్టలతో మనసుల
కడుపార నవ్విస్తరు !!

ఉన్నతలక్ష్యాలకై మీరు
కష్టపడి చదవాలి
చెడుమార్గాలకై మీరు
దూరంగా నడవాలి !!

అవదులల్లో మీరు
అనగిమనగి ఉండాలి
బాధ్యతల్లో మీరు
నైపుణ్యం పొందాలి !!

బాలల్లారా చదువేమీకు
పదునైన ఆయుధం
నిరంతర కష్టమేమీకు
విజయమిచ్చు పథం !!



-తాండ్ర చిరంజీవి
9959180792.

## జీవితపు పరిమళాలు

హృదయం దూదిపింజ వలె గాలిలో తేలియాడనారంభించింది...
నీ ఆగమనపపు కబురు తరంగాలు...
గుండె కవాటాల్లోకి ఎప్పుడు చొచ్చుకుపోయాయో ఏమో మరి!

ఇంటి ముంగిట్లో విరబూసి
సువాసనల గుబాళింపులతో
నా నాసికను తడిమి...
నేనెక్కడున్నానో కనిపెట్టమని
సవాలు విసిరిన సంపంగినీ
వెదకాలనిపించనంతటి ఆతృత...

జామ చెట్టుపైని చిలుకమ్మ పలుకులకూ
బదులివ్వలేని పరాకు...

చేరువవుతున్న నీ అడుగుల సడి...
కోటి వసంతాలను మోసుకు రాగా...

తోటలోని పలు పూ మొగ్గలు
ఒక్కసారిగ విరిసి
సుగంధాల విందులు చేసినట్లుగా...
నీ నవ్వులు సమ్మోహనాస్త్రాలై ఎదను చేరగా...

నేను లతలా అల్లుకుపోయా
నీ ఆలింగనంలో మన నూరేళ్ళ
జీవితపు పరిమళాలనూ ఆఘ్రాణిస్తూ...!



-వెగ్గలం ఉషశ్రీ
9440370066

## నవ్వుల నెలవంకలు

బుడతలు భావి భారత నిర్మాతలు
నవ వసంత చైతన్య కిరణాలు
ఆలోచన పొద్దుపొడుపులు
దేశ దశ దిశ ను మార్చే కుసుమాలు.
అమ్మా నాన్నల ఆశాజ్యోతులు
ఇంటిని నందనం చేసే నవ్వులనెలవంకలు
వారసత్వ పౌరుశాల అగ్గి పిడుగులు
జాతి మురిసిపోయే పరిమళాలు.
చాఛానెహ్రూకు ప్రియనేస్తాలు
అబ్దుల్ కలాం కు అమితమైన మిసైల్స్
చిరునవ్వులు చిందించే చిరుదివ్వెలు
భారత కీర్తి పతాకాన్ని ఎవరెస్ట్ పై
ఎగిరేసే సాహస సైనికులు
భారతమాత సిగలో
సింధూరపుపువ్వులు
భారత సంస్కృతికి అంబాసిడర్‌లు



-తాటిపాముల రమేష్
7981566031

## మహాత్ముని సందేశం....

అమరుల త్యాగ ఫలం ఈ భారతం.
ఆదమరిచి నడవము అనుక్షణం.
గాంధీ జీ కలలు కన్న స్వరాజ్యం.
కళ్ళలోనే కాదు హృదయంలో ఉంచుదాం పదిలం.
ఇలలో జగమెరిగిన సత్యం.
ఈ సమాజాన్ని రక్షించే
బాధ్యత మనదే అనునిత్యం.
గాంధీజీ చెప్పిన అక్షర సత్యం.
నీతి నిజాయితీలే మనకు పరమార్థం.
ఉడుకు రక్తంలో కాదు విజ్ఞతనే శాశ్వతం.
ఊరుకున్న విజ్ఞాని ఈ దేశానికి చేసిన నేరం.
గాంధీజీ చూడాలన్నది ఆ స్వప్నం.
వనితకు వందనం చెప్పాలన్న సారం సోదరభావం.
రుణ మన్నది ఉంచుకోకు నీవు
ఈ దేశానికి అదే మన సంకల్పం.
రూపమే కావాలి ఈ దేశం
అవనిలో ఓ ఆణిముత్యం.
మహాత్ముని ఆ సందేశం.
ఈ భారతావనికి ఓ అద్భుత వరం.



-చిటికెన కిరణ్ కుమార్
9490841284

# బాల వికాసం

మొహంమ్మీద సన్నటి వానచినుకులు పడుతున్నట్టు...ఎవరో మృదువుగా పిలుస్తున్నట్టు... అనిపిస్తూ వాళ్లకు మెలుకువ వచ్చింది. కళ్ళు తెరిస్తే పైన వెన్నెల నిండిన ఆకాశం. చంద్రుడు, చుక్కలు. ఎదురుగా నీళ్ళగ్లాసు పట్టుకున్న గిరి నవ్వుతూ పలకరిస్తున్నాడు. వెన్నెల గంధం పూసుకున్న వింధ్య మారుతం హాయిగొలిపేలా నిమురుతూ వెళుతున్నది. మెల్లగా లేచి నిలబడ్డారు వాళ్ళు. వాళ్ల నిలబడగానే వాళ్ల కింద ఉన్న సోఫాలాంటిది క్షణాల్లో కంటికి కనిపించనంత చిన్నగా ముడుచుకుపోయి అదృశ్యమైంది. వాళ్ళు బయటకు అడుగు పెట్టగానే ఆ సాసర్ లాంటిది చిన్నగా మారిపోయింది. దాన్ని తీసుకుంటూ " మీకు మా ఇంటిలోనికి స్వాగతం!" చిరునవ్వు నవ్వుతూ వాళ్ళతో అన్నాడు గిరి. వాళ్ళు ఇంకా అయోమయం లోంచి పూర్తిగా బయటకు రాలేదు.

"ఇది మీ ఇల్లా?!" చుట్టూ చూస్తూ, ఆశ్చర్యపోతూనే అడిగాడు బాలవర్ధన్. "ఇక్కడికి ఎలా వచ్చాం? ఎప్పుడొచ్చాం?"

"ఇప్పుడే. కొద్దిసేపైంది. ఇది మాయిల్లే. మాయింటి పెరట్లో ఉన్నాం. రండి ఇంటి లోపలికి పోదాం" అంటూ ఇంటి లోపలికి దారి తీస్తూ కదిలాడు గిరి. అది ఎప్పుడో కట్టిన పాత పెంకుటిల్లు. ఇంటి ఆవరణ చుట్టూ కంచె నాటారు. చుట్టూ పొలాలు కనబడుతున్నాయి. పొలాలకు అవతలి వైపున దూర దూరంగా కొన్ని ఇండ్లు కనబడుతున్నాయి. ఊరికి దూరంగా ఉన్న ఇల్లు అది. కంచెకు లోపలి వైపు చెట్లు, పూలమొక్కలు, ఓ చేదబావి కనబడుతున్నాయి. ఇంట్లో వేరే మనుషులెవరూ కనబడక పోవడం చూసి "మీ అమ్మానాన్నా ఎక్కడికెళ్ళారు?" అడిగాడు బాలవర్ధన్ ఆ ఇల్లంతా కలియచూస్తూ.

"లేరు. మీ అమ్మా నాన్నా ఎక్కడున్నారో, మా అమ్మా నాన్నా అక్కడే ఉన్నారు!" చెప్పాడు గిరి.

ఆ సమాధానాన్ని వాళ్ళు ఏమాత్రం ఊహించలేదు! "అంటే? " ఏమీ అర్థం కానట్టు... రెట్టించాడు మళ్ళీ బాలవర్ధన్.

"చెప్తాను. నాకు ఓ అక్క కూడా ఉంది. తను కూడా ఇప్పుడు అక్కడే ఉంది. మేం కవల పిల్లలం. మేం పుట్టిన ఇరవైయ్యేదు రోజులకు మా అమ్మానాన్నలను ఎవరో ఎత్తుకు పోయారు. పేదవాళ్లం కనుక ఎవరూ పెద్దగా పట్టించు కోలేదు. కొంత వెతికి తరువాత మానేసారు. మా తాతయ్యే మమ్మల్ని పెంచాడు. ఓ సంవత్సరం కిందట హఠాత్తుగా ఓరోజు మా అక్క కూడా మాయమైంది. అదే రోజు మా తాత కూడా చచ్చిపోయాడు. ఎందుకు అలా ఆకస్మికంగా చచ్చిపోయాడో ఏమీ అంతు పట్టలేదు. మమ్మల్ని పట్టించుకునే వాళ్ళే లేకపోయారు.

...సరిగ్గా మూడు రోజుల కిందట, రాత్రి పన్నెండు గంటలకు మా అక్క ఈ ఇంట్లో ప్రత్యక్షమైంది."

"ఇంత కాలం ఎక్కడుందట? ఎటు వెళ్లిందట? ఇప్పుడెక్కడుంది?" వెంట వెంటనే గబగబా అడిగాడు రాము.

"వివరాలు ఎక్కువ ఏమీ చెప్పలేదు. ఓ గంట మాత్రమే ఉండి, హడావిడిగా వెళ్ళిపోయింది. ఆ మాయ ఉన్న చోటుకు వెళ్తున్నాని చెప్పి పోయింది." గిరి విచారంగా చెప్పాడు ఆ మాటలు.

ఆ మాటలు వాళ్ళను మరింత ఆశ్చర్యపోయేలా చేశాయి. "మాయ ఉన్న చోటికా?! అదెక్కడుంది?.." బాలవర్ధన్ ప్రశ్నలో ఆశ్చర్యం కంటే దాని గురించి తెలుసుకునే కుతూహలం ఎక్కువ కనిపించింది. "ఆ చోటు ఎక్కడుందో నాక్కూడా తెలియదు. మా అక్క తెలుసుకుంటానని చెప్పింది. కనుక మీరు మా అక్కను కలుసుకోవాలి." "ఆమె ఎక్కడుందో తెలియకుండా, మీ అక్కయ్యను కలుసుకోవడం ఎలా?' రాము ఆతురతతో ప్రశ్నించాడు.

"ఆ విషయం కూడా నాకు తెలియదు. కానీ మిమ్మల్ని అక్కడికి పంపించగలను."

"నిజంగానా?! ఆమె ఎక్కడుందో కూడా తెలియకుండా మమ్మల్ని అక్కడికి ఎలా పంపిస్తావ్?"

"చెప్తాను వర్ధన్ బాబూ! ఇప్పుడు మనం ఉన్న ఈ ఉజ్జయినికి ఉత్తరాన చాలా దూరంలో అది ఎక్కడో మంచు కొండల్లో ఉన్నట్టు మాత్రం తెలుసు."

"ఏమిటీ! మనం ఇప్పుడు ఉజ్జయిని దగ్గర ఉన్నామా?" మరో సారి విస్తుపోతూ అన్నాడు రాము.

ఆ గిరి చెప్తున్న ప్రతిమాట తనకు నమ్మశక్యం కానట్టుగానే ఉంది.

"ఔను. ఇది మధ్య ప్రదేశ్‌లో ఉన్న ఉజ్జయిని నగరం దగ్గర ఉన్న చిన్న పల్లెటూరు." చెప్పాడు గిరి.

"అంటే... ఇది మన పాతకాలపు జానపద సినీమాల్లో, చందమామ కథల్లో ఉండే ఉజ్జయిని నగరమేనా?" బాలవర్ధన్‌ను అడిగాడు రాము.

బాలవర్ధన్ ఓ సారి గిరి వైపు చూసి రాముతో చెప్పాడు "గిరి చెప్పిన మధ్య ప్రదేశ్‌లో ఉన్న ఉజ్జయిని నగరం అంటే అదే. సిప్రా నది ఒడ్డున ఉన్న అత్యంత ప్రాచీనమైన ప్రసిద్ధమైన నగరం ఉజ్జయిని. విక్రమాదిత్యుని రాజధాని ఇది. అతణ్ణే విక్రమార్కుడు అని కూడా అంటారు. 'పట్టు వదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళి' అని ఎన్నో కథలు మాఅమ్మ నాగరత్నమ్మ చెప్పేది.

ఆ విక్రమార్కుడు ఈ ఉజ్జయిని రాజే. అతని పేరుమీద విక్రమ శకం కూడా ఉంది. అవంతిక, విశాల, కుముద్వతి, ప్రతికల్ప, అమరావతి అనే పేర్లు కూడా ఈ నగరానికి ఉన్నాయ్. కాళిదాసు అనే మహాకవి ఇక్కడి వాడే. కృష్ణుడు, బలరాముడు, కుచేలుడు బాల్యంలో ఇక్కడే సాందీపని ఆశ్రమంలో చదువుకున్నారట. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన మహాకాలుని క్షేత్రం ఈ ఉజ్జయిని. నెట్‌లో ఇంకా చాలా సమాచారం ఉంది ఈ ఉజ్జయిని గురించి."

"నేనూ విన్నానా కథలు. కొన్ని చందమామల్లో కూడా చదివాను. చాలా ఏళ్ళ కిందట భట్టి విక్రమార్క సినిమా కూడా చూశాను" చెప్పాడు రాము. "అయితే మనం ఆ గుహ లోంచి ఇక్కడికి ఎలా వచ్చాం? నువ్వు మమ్మల్ని నిలబెట్టిన ఆ ప్లేటో, సాసరో ఏమిటి? నీకేమైనా మంత్రాలు వచ్చా?" గిరిని సందేహంగా చూస్తూ అడిగాడు రాము.

"నాకు ఏమంత్రాలూ రావు రామన్నా! అది మాయ సృష్టించిన వాహనం. దానిలోనే మనం ఇక్కడికి వచ్చాం." తన మాటలు వాళ్ళు నమ్మడం లేదని పించింది గిరికి. "నమ్మలేక పోతున్నారు కదా? కానీ నేను ఇప్పుడు చెప్పిందంతా నిజమే. అమ్మతోడు" అంటూ తలమీద చేయి పెట్టుకుని ఒట్టు పెట్టుకున్నాడు.

"ఛఛ!...అదేంకాదు గిరీ! కానీ కొన్ని సందేహాలు!..అసలు నిజంగా మాయ అనేవాడు ఉన్నాడా?

ఉంటే వాడెవడు? వాడు సృష్టించిన ఆ వాహనం నీ దగ్గరకు ఎలా వచ్చింది? అప్పుడు పాతాళ్‌కోట్ దగ్గర మీ ఊరుందని చెప్పావు.కానీ ఇప్పుడు ఉజ్జయిని అంటున్నావు?" అన్నాడు బాలవర్ధన్ గిరిని ప్రశ్నార్థకంగా చూస్తూ.

"ఈ గుండ్రటి వస్తువును మా అక్క తెచ్చి ఇచ్చింది. మళ్ళీ దీన్ని రేపు తనకు అప్పగించాలి. దానిలోనే రేపు మీరు అక్కడికి పోతారు. నన్ను పాతాళ్ కోట్ దగ్గర మీకు అలా చెప్పి, మీతో



## బాలవర్ధన్

ఈ తరం టీనేజ్ పిల్లల ఆధునిక కాల్పనిక నవల

( ప్రసిద్ధ జానపద కథ బాలనాగమ్మ కథ స్ఫూర్తితో ఆధునిక సృజన)

13

ప్రసిద్ధ బాలల రచయిత
డా॥ వి.ఆర్.శర్మ కలం నుండిజాలువారిన
ఈతరం టీనేజ్ పిల్లల ఆధునిక
కాల్పనిక నవల 'బాలవర్ధన్'.
ప్రతివారం 'నేటినిజం' పాఠకుల కోసం ప్రత్యేకం...





పరిచయం చేసుకొమ్మని కూడా మాఅక్కే చెప్పింది. అప్పటికి అలా పరిచయం చేసుకోవడమే అవసరం అని మా అక్క చెప్పింది వర్ధన్‌బాబూ!"

"సరే గిరీ! మన వాళ్ళ విషయంలో నీకు తెలిసిన విషయాలు మరేమైనా ఉంటే చెప్పు?" అడిగాడు బాలవర్ధన్.

"మా అమ్మానాన్నలనూ, మా అక్కనూ ఎత్తుకు పోయిన మాయ వాళ్లను తన స్థావరంలో బంధించి ఉంచాడట. అక్కడ మీ అమ్మానాన్నలతో బాటు మరి కొందరిని కూడా వాడు బంధించి ఉంచాడట. అసలు వాడి పేరేమిటో ఎవరికీ తెలియదట. మాయ అనేది వాడికి మనుషులు పెట్టుకున్న పేరట. వాడు ఉండే చోటేదో, ఏంచేస్తాడో ఎవరికీ తెలియదట" నాక్కూడా ఇంతే తెలుసు. మిగిలిన విషయాలు మా అక్క నడిగి తెలుసుకొండి." గిరి చెప్పడం ముగించాడు.

"సరే! మనం ఎప్పుడు బయలుదేరి వెళ్లాలి ?" అడిగాడు బాలవర్ధన్.

"రేపు పొద్దు పొడుపు కంటే ముందే వెళ్ళిపోవాలి. ఐదు గంటలకల్లా బయలు దేరాలి. అదీ, మీరు మాత్రమే పోతారు. నేను రావడానికి లేదు. దానిలో ఇద్దరే పోవచ్చు" గిరి చెప్పాడు.

"అదెలా? ఎక్కడికి వెళ్ళాలో మాకు తెలియదు కదా?"

"అదే మిమ్మల్ని తీసుకొని పోతుంది రామన్నా! అక్కడికి వెళ్ళగానే మా అక్క మీరున్న చోటికి వచ్చి కలుస్తుంది. మీరు పోయే సరికే అక్కడ మీకోసం ఎదురు చూస్తుంటుంది. ఏమీ కంగారు పడకండి. సరే, నాకు ఆకలిగా ఉంది. మనం తినడానికి ఏమైనా చేస్తాను" అని చెప్పి, గిరి వంటింటి వైపు కదిలాడు.

"మేం కూడా సహాయం చేస్తాం. పద, కలిసే ఏమైనా తినడానికి చేసుకుందాం!" అంటూ బాలవర్ధన్ తాను కూడా వంటింటి వైపు నడుస్తుంటే, రాము కూడా వాళ్ళను అనుసరించాడు.

"మరొక ముఖ్యమైన విషయం చెప్పాలి మీకు. మీ ఫోన్‌లూ, ఇంకా అలాంటి ఏరకమైన ఎలక్ట్రానిక్ వస్తువులూ మీతో వెంట తీసుకెళ్ళడానికి లేదు. అవి ఎటువంటివైనా, ఎంత చిన్నవైనా సరే. అన్నీ ఇక్కడే పెట్టేసి వెళ్ళాలి. అవి మీ వెంటవుంటే అక్కడ అడుగు పెట్టగానే మీరు వాడికి దొరికిపోతారు. అందుకు ఒప్పుకుంటేనే మిమ్మల్ని పంపించుమని మా అక్క చెప్పింది'' అని, ఏమంటారు అన్నట్టు వాళ్ళవైపు చూసాడు గిరి.

"సరే, అలాగే చేద్దాం గిరి! మీ అక్క ఎలా చెప్తే అలాగే చేద్దాం. మేం అక్కడికి వెళ్ళడమే మాకు కావాలి. అందుకోసం మేం దేనికైనా సిద్ధం!" బాలవర్ధన్ మాటలను రాము వ్యతిరేకించలేదు.

ఆ రాత్రి వాళ్ళు తమ ఇళ్ళకు ఫోన్లు చేసి, 'తాము క్షేమంగా ఉన్నామని, అనుకోకుండా ఉజ్జయిని వచ్చామని, ఇక్కడ చూడాల్సినవన్నీ చూసి వచ్చేస్తామని, తమకోసం ఏమీ కంగారు పడవద్దని' చెప్పారు.

(సశేషం..)



-డా॥వి.ఆర్.శర్మ
సెల్:9177887749

## బాల గేయం

### తులసి

ఇంటి ముందు తులసి పాదు
ఇంగితంగ పెట్టుకో!
ఆరోగ్యపు గాలినెల్ల
హాయిగాను పీల్చుకో!

జలుపు, దగ్గు నివారణకు
శ్వాసకోశ రక్షణకూ
తులసి దళాలే అమృత
తుల్యమ్మని తెలుసుకో! ॥ఇం॥

అందుకే పూర్వీకులు
ఆధ్యాత్మిక చింతనతో
కార్తీకంలో తులసికి
కల్యాణం జరిపింతురు!
ఏ పురాణ మెటులున్నా
ఏపుగాను పెరుగు 'తులసి"
పరిసరాల కెల్ల స్వచ్ఛ-
ప్రాణ వాయువందించును
అందుకే ఇంటింటను
అట్టి తులసి అగుపించును!
వనితలంత సౌభాగ్యం
వర్ధిల్లగ పూజింతురు! ॥ఇం॥



- డా॥ వడ్డేపల్లి కృష్ణ
9246541699

## బంగారు భవిత

రారండోయ్ రారండోయ్
బాలబాలికలు రారండోయ్
ఆటలాడగ రారండి
ఆరోగ్యంగా ఉండండి
పాటలు పాడగ రారండి
చిలుక పలుకులు పలకండి
కోకిల గొంతు మీదండి
చక్కని భవితా మీదండి
చకచక పరుగులు తీయండి
దేశసేవకై కదలండి
రారండోయ్ రారండోయ్
బాలబాలికలు రారండోయ్

-పిడపర్తి అనితా గిరి
సిద్దిపేట

## బాలలం

బాలలమండి బాలలం
భారతావనిలో వెలుగులం ॥బాలల॥
నింగి నేలకు నిచ్చనలేసి
ఊహల బాటలు వేసేస్తాం
చిన్న పెద్ద చేతులు పట్టి
జగతినంతా చుట్టేద్దాం ॥బాలల॥
పలక బలపం చేతబట్టి
వర్ణమాలతో పరుగులు పెట్టి
అక్షర కాంతులు వెదజల్లి
విజ్ఞాన మాలికలు అల్లేస్తాం॥బాలల॥
నీతి న్యాయం ముచ్చటించి
ధర్మ రక్షణకు పాటుపడుతాం
కల్మషం లేని సమాజ స్థాపనకు
బాలల హరివిల్లుల
నవ్వులు పూయిస్తాము॥బాలల॥



-ఉంద్రాళ్ళ రాజేశం
9966946084

## స్ఫూర్తి ప్రదాతలు

పంకంనుండి పరిఢవిల్లి
పుట్టిన పరిమళ స్ఫూర్తి- పద్మం!
సుత్తిదెబ్బలతో సుందరహారమై
మెరిసేటి స్ఫూర్తి-స్వర్ణం!
ఉలిదెబ్బలెన్నో తిని తిని ఓర్చి
మనోహరమై నిలిచే స్ఫూర్తి-శిల్పం!
గొడ్డలి దెబ్బలు పడినచోటనే
పల్లవించి ఫలమిచ్చేస్ఫూర్తి రూపం-వృక్షం!
దేశం కోసం దేహంత్యజించిన స్ఫూర్తి నేతలు
ఆజాద్ భగత్ వంటి తేజోమూర్తులు!
కటిక పేదరికపు కర్మను
ఖండించి జయించిన స్ఫూర్తి దాతలు
లింక్ , కలాం లాంటి నేతలు!
ఇలా ఎందరో ప్రతికూలతలను ప్రతిఘటించి
వేగుచుక్కలై వెలిగిన మహనీయులు -
మనకందరికీ స్ఫూర్తి ప్రదాతలు!



-డా.పింగళి గంగాధర్ రావు
చరవాణి:7013072972.

## పిసినారి (కథ)

అవంతి కాపురంలో మల్లయ్య అనే వ్యాపారస్తుడు ఉండేవాడు. అతడు బట్టల వ్యాపారం చేసి బాగా డబ్బు సంపాదివచ్చాడు. భార్యా పిల్లల కన్నా డబ్బు మీదనే ఎక్కువ మక్కువ చూపేవాడు. భార్యా పిల్లల అవసరాలు కూడా పూర్తిగా తీర్చే వాడు కాదు. తన అవసరాలకు కూడా డబ్బు ఉపయోగించేవాడు కాదు. దానధర్మాలు చేసేవాడు కాదు. పిసినారి తనం చూపించేవాడు .భార్య పిల్లల ఆరోగ్యం క్షీణించిన పట్టించుకునేవాడు కాదు. ప్రతిరోజు సంపాదించిన డబ్బు మూటను తీసి, చూసి మురిసిపోయే వాడు. ఒక పెట్టెలో పెట్టి తాళం వేసే వాడు. కొంతకాలానికి ధనం మూట ఇంట్లో ఉంటే దొంగలు దోచుకుంటారేమోనని భావించాడు. అవంతి కాపురానికి సమీపంలో ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో దాచి పెడితేబాగుంటుందని భావించాడు. ఒకరోజు ఎవరికీ తెలియ కుండా నిర్మానుష్య ప్రదేశానికి పోయాడు. ఒక గోతిని త్రవ్వి నాడు. అందులో ధనము మూట పెట్టి, గోతిని మట్టితో పూడ్చి వేసి నాడు. దానిపై కంపను వేశాడు. తిరిగి ఇంటికి వచ్చాడు. ప్రతిరోజు ఎవరికి తెలియకుండా వెళ్లేవాడు. గోతిని తవ్వి ధనం మూట చూసి, సంతోషించేవాడు. మళ్లీ గోతిలో ధనం మూట పెట్టి గోతిని పూడ్చి వేసేవాడు. కంప వేసేవాడు. ఇలా రోజు చేస్తుండగా ఒకరోజు భూమయ్య అనే వ్యక్తికి మల్లయ్య మీద అనుమానం వచ్చింది. మల్లయ్య ప్రతి రోజు ఇదే సమయానికి ఎక్కడికి వెళ్తున్నాడు. చూద్దాం అనుకుని మల్లయ్యకు తెలియకుండా మల్లయ్య వెళ్ళిన నిర్మానుష్య ప్రదేశానిక భూమయ్య వెళ్ళాడు. మల్లయ్య చేస్తున్న తతంగం అంతా దాగుండి చూశాడు. మల్లయ్య ఇంటికి వెళ్ళిన తరువాత భూమయ్య గోతి దగ్గరకు వెళ్లి, గోతి తవ్వి నాడు. మూటను తీశాడు. మూట విప్పి చూసాడు. అందులో ధనం ఉంది. గోతిని ముందటి వలె పూడ్చి, కంప వేసి ఇంటికి మూట తీసుకుని వెళ్ళిపోయాడు. ప్రతిరోజు వలే మల్లయ్య ధనం పెట్టిన చోటికి వచ్చాడు. గోతిని తోడి నాడు. మూట కనిపించలేదు. పెద్ద ఎత్తున రాగం తీసి ఏడవడం మొదలుపెట్టాడు. ఏడుపు విని, కొందరు ప్రజలు అక్కడికి వచ్చారు. జరిగిన సంగతి తెలుసుకున్నారు. ఎవరికి ఉపయోగపడని ధనము ఉంటే ఎంత? లేకుంటే ఎంత? అంటూ ధనం మూట కు బదులు బండను ఉంచి సంతోషించు మనీ పిసినారి మల్లయ్యకు చెప్పి వెళ్లిపోయారు.



-జాధవ్ పుండలిక్ రావు
పాటిల్
సెల్ నెం.9441333315

## లేళ్ళకోరిక (కథ)

అది దండకారణ్యం.అక్కడ అన్ని జంతువులూ చక్కగా బతుకుతున్నాయి. సాధు జంతువులకుముఖ్యంగా లేళ్ళకు అది అనుకూలమైనదే గానిపులుల బెడదతో అవి ఎప్పుడూ బెరుకు బెరుకుగా బ్రతుకుతున్నాయి.పచ్చని పచ్చిక కావలసినంత వాటి నోటికి అందుతునే ఉంది.

వాగుల్లో నీరు త్రాగి పచ్చని చెట్లనీడల్లో విశ్రాంతి తీసుకోవచ్చు.ఐనా వాటికి కంటినిండా నిద్ర రావడంలేదు.ప్రతీ క్షణం ఒక కన్ను తెరవడం

ఒక కన్ను మూయడం ఒకక్షణం పొదలవైపు తొంగిచూడడం తమ గుంపులో ఎవరో ఒకరు

పులిబారిన పడుతున్నారేమోనని కలియదిరగడం వాటికి తప్పలేదు. ఈ పరిస్థితిని

నుండి బయటపడడం కోసం ఒక ఉడుకు రక్తంగల లేడి ఆలోచించి తమ సమూహాన్ని కలిసింది.

''పెద్దలారా!మనం ఎన్నాళ్ళు పులులకు ఆహారంగా మారుతాం.మనల్ని సృష్టించిన బ్రహ్మదేవుణ్ణి అడుగుదాం అంది .సరేనని అన్నీ బ్రహ్మవద్దకు పరుగులెత్తుకొని వెళ్ళాయి..ఇందరు ఒకేసారి రావడం చూసి ఆశ్చర్యపడి బ్రహ్మ

వాటి కోరిక ఏమిటో అడిగాడు."బ్రహ్మదేవా!

ప్రశాంతమైన అడవులను మంచి పచ్చికను

ఇంకా పచ్చని చెట్లను ఇచ్చారు.కానీ పులుల బెడదను లేకుండా చేయండి.అదే మా కోరిక

అన్నాయి."తథాస్తు"అన్నాడు బ్రహ్మదేవుడు.

పులులతో బెడదే కాదు పులులే లేకుండా చేసాడు బ్రహ్మ.ఇక లేళ్ళు హాయిగా తిరగడం ప్రారంభించాయి. లేళ్ళ సంఖ్య విపరీతంగా

పెరిగిపోయింది.తినడానికి పచ్చిక చాలినంతలేదు.కొన్ని చెట్లూ,తీగెల ఆకులూ కరువైనాయి.కొద్దిరోజుల్లో తినడానికి గడ్డే లేకుండ పోయింది.అడవి ప్రక్కపంటపొలాలనూ

నాశనంచేసాయి.ఇప్పుడు వాటికి ఆహార సమస్య.అస్సలు గడ్డి, ఆకులు దొరకని స్థితి.

అవి మరలా బ్రహ్మ దేవుని దగ్గరకు వెళ్ళాయి.ఈ సారి బ్రహ్మ వరం ఇచ్చేముందు

ఆయన చెప్పిన మాటలువినిఆలోచనలో పడ్డాయి.

''చూడండి లేడి కూనల్లారా!మీ మనసు గ్రహించాను. ప్రతీసారీ మీకోరికలే నెరవేరాలని వరమీయలేను".ఒక సారి అటుచూడండి.అంటూ

ఒక దృశ్యాన్ని చూపాడు.దండకారణ్యంలో పచ్చికంతా అక్కడ కనబడుతోంది.పరుగున వెళ్ళి తినేయడానికి ఉరికాయి లేళ్ళు."ఆగండి

అవి మీ దండకారణ్యంలో పుట్టకుండా వరమిమ్మని కోరాయి.వాటికి వరమిచ్చేసాను.

ఇప్పుడు చెప్పండి.నేనేంచెయ్యాలి."అన్నాడు బ్రహ్మదేవుడు.లేళ్ళు తమ వరం తమకే అపకారం తెచ్చేదిలా ఉందని గ్రహించాయి.

"దేవా!దండకారణ్యాన్ని మునుపటిలిగే ఉంచండి స్వామీ''అంటూ తిరుగు ముఖం పట్టాయి.దండకారణ్యానికిరాగానే పచ్చనిగడ్డితో పాటూ పులులూ కనబడడం ప్రారంభించాయి.



-కిలపర్తి దాలినాయుడు
9491763261

## యవనిక

వధువు మెడలో పసుపుతాడు!
వరుని దూకుడుకు పలుపుతాడు!!
వధూవరులకు వలపుతాడు!!!
వివాహాలు స్వర్గంలో నిర్ణయమౌతాయి!
అరుగులపై సప్తవర్ణాలుగ ఆవిష్కృతమౌతాయి!!
మంగళవాద్యాలు వేదమంత్రాలు మార్మోగుతాయి!!!
అక్షతలు అక్షర ఆశీర్వచనాలౌతాయి!
పంచభక్ష్య పరమాన్నాలు పసందు చేస్తాయి!!
నానావిధ వినోదాలు కనువిందు చేస్తాయి!!!
దాంపత్య సంగీతం సరాగమౌతుంది!
సంతానం సంప్రాప్తిస్తుంది!!
సంసారం విశ్వవృక్షమై విస్తరిస్తుంది!!!
కష్టసుఖాలు కలిమిలేములు సహజీవనాలు!
అష్టైశ్వర్యాలు ఆడంబరాలు మమజీవనాలు!!
ఆపదమొక్కులు ఆటవిడుపులు సమవర్తనాలు!!!
ఆలుమగలిరువురు సరిసమానం!
ఆత్మీయతానురాగాలు సర్వసమానం!!
ఆశయ సాధనలో మానావమానాలు సహభాగం!!!
భువిలో భౌతిక సంపదల బాటలు!
దివిలో పాపపుణ్యాల మూటలు!!
చరిత్ర యవనికపై చెరగని జాడలు!!!
ధరిత్రి సంస్కృతిలో సప్తపదులు!
పారంపరిక విధులు!!



-కరిపె రాజ్ కుమార్
8125144729

## రాత - గీత

### గ్లోబ్ (విలేజ్) గర్ల్



టైట్ జీన్స్ లూజ్ షర్ట్
కర్లింగ్ హెయిర్ కళ్ళకు గాగుల్స్
బిట్‌హీల్స్ కటింగ్ లుక్స్
బైక్‌పై సిటింగ్ ఇంగిలీసు టాకింగ్
ఓ అన్నా!
ఎవరే ఆ టింగురంగడు
టిక్కు టిక్కులాడి హైటెక్ లేడినే
ఓ నా చెల్లెలా...

### అసెంబ్లీ



ఏంటా గోల?
టోపీల గొడవ
అదేం షాపూ..?
బాతఖానీ షాపు.



జగదీష్
సెల్: 9290827384
గీత-వర్చస్వి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 'పీచు మిఠాయి' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. 'పీచు మిఠాయి' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.. - సంపాదకులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
ఏకాంశ కవిత్వం నిర్వహణ:
**డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు,** *9441046839*

## పునర్నిరీక్షణ

ఒక జత కళ్లెప్పుడూ
వీధి చివర కాపలా డ్యూటీ చేసేవి
సైకిల్ బెల్లు కోసం
ఒక జత చెవులు
పడిగాపులు కాసేవి
ఏ సైకిల్ బెల్లు మోగినా
కళ్ల పరిమాణానికి రెక్కలొచ్చేది
'బూర్ మిఠాయ్' అన్న పిలుపు
అమృతవాక్కులా వినబడేది
ఆ కంఠం
నోట్లో నదీ ప్రవాహానికి ఒక కారణం.
మంత్రం వేసినట్టు
ఒక జత కాళ్లు
ఆ గొంతును గమ్యం చేసుకునేవి
తీగలుగా సాగి వృత్తాకారంలోకి మారిన
రంగు రంగుల బూర్ మిఠాయి
చేతులు మారగానే
నోరు వర్ణమయమయ్యేది.
నోటి తీపికి కారణమైన
ఆ సైకిలు వైపు దృష్టి
ఆరాధనాపూర్వకం
రెండడుగులు వేయగానే
పుల్ల ఒక్కటే మిగిలి
మిఠాయి మొత్తం ఆవిరయ్యేది.
'బూర్ మిఠాయ్' ..
ఎక్కడో వినబడే అరుపు
దూరంగా వెళ్ళే రైలు కూతలా
క్రమంగా గాలిలో కలిసేది
సైకిలు కోసం పునర్నిరీక్షణ
తర్వాతి రోజు కోసం
ఎదురుచూపుగా మారేది.



**-డా. రాయారావు సూర్య ప్రకాశ్ రావు,**
9441046839

## కరిగిపోయే కరనేస్తం

నా చిన్నప్పుడు
మావూళ్ళో
టింగ్ టింగ్ గంటకొట్టుకుంటూ
సైకిల్ తొక్కుతూ వచ్చే అతను
ఒకదగ్గర పిల్లలందరూ గుంపుగూడు
పెద్ద గుండు సీసాలో తెల్లగా పల్చనిపొర
చుట్టలు చుట్టలుగా ఒక పుల్లకు చుట్టి
రంగురంగుల నీళ్లు చల్లి ఇస్తే
ఐదు పైసలకే మహదానందం
నాలుకకు మెల్లిమెల్లిగా అంటిస్తూ
నాకుతూ తింటుంటే ఎంత తృప్తి!!.
పండుగలు పబ్బాలొస్తే
ఊళ్ళో జాతరలు జరుగుతుంటే
గుడిముందు ప్రత్యక్షం
బడిముందు కాపలా
జెండా వందనం రోజుల్లో
బతుకమ్మ ఆటలు
చెరువుదగ్గర నిలబడితే
పిల్లలం మూగేవాళ్ళం
అదొక తీయని అనుభూతి
జ్ఞాపకాల మాధుర్యం
తీపి రోజులు మరలి రావు
ఎదలో నిలిచిన నాటి తీపి గుర్తులు
మరచిపోని ఆనంద దినాలు!!



**-డా. చీదెళ్ళ సీతాలక్ష్మి**
+1(737)2059936

## బాల్యమే ఒక మిఠాయి

గుర్తుకొస్తున్నాయి
గుర్తుకొస్తున్నాయి
చిన్ననాటి చిలిపిపనులు
గుర్తుకొస్తున్నాయి
గుర్తుకొస్తున్నాయి.
దోబూచులాటలు
దొంగాటలు
దోచుకున్న బుడిబుడిబొంగరాలు
దొంగిలించిన పచ్చిమామిడికాయలు
దుమ్మురేగిన బెల్లపచ్చులముక్కలు
ధన్యమయిన ఆ బాల్యమే బాల్యం.
ఐదుపైసలిస్తేచాలు ఎగిరేసి
ఐరావతమెక్కినంత బలం
ఐదు పైసల డబ్బులతో
ఐస్ ఒకటి పీచుమిఠాయొకటి
ఐస్ అయిపోయి
ఒకచేతిలో ఐసుపుల్ల
ఇంకోచేతిలో పీచుమిఠాయి
నాజీవితనీలోకి
మధురమైన అలనాటిరోజులొస్తాయా
బాల్యంరోజులు గుర్తుకుతెచ్చుకొని
బంగారంలా ఆనందిస్తూ
పీచుమిఠాయిని ఆస్వాదించడమే
ఇప్పుడు నేను చేయగలిగే పని.



**-తాతపూడి సోమశేఖర శర్మ**
8328079336

## జీవితమే పీచు మిఠాయి

తియ్యనైన మిఠాయి
ఇష్టమైన మిఠాయి
పిల్లలకు పెద్దలకు ఇష్టమే
పిల్లల మారాం మరిపించేది
అల్లరికి స్పీడ్ బ్రేకర్
పెద్దల నోరు వూరించేది
అందనైన లేత గులాబీ రంగు
తళ తళలాడే ప్యాకింగ్ కవర్లు
గంట వాలా వచ్చును లే...
తన వెంట తెచ్చునులే...
చిన్నారుల చూపు దానిపై పడును లే
కొనే దాకా మారాం షరా మామూలే
కష్టాలు మరిపించేది
మదినే మురిపించేది
జీవితంలో కష్టాలను ఓర్చుకుంటే
స్థిత ప్రజ్ఞత తో నడుచు కుంటే
జీవితమే అందమైన పీచు మిఠాయి
సుఖ సంతోషాల తీపి మిఠాయి



**- కె. శైలజా శ్రీనివాస్**
8019736254

## మృదు మధురం

కవిత ముసుగులో ఒదుగుతున్న
తియ్యటి జ్ఞాపకమొకటి
మనసులు మల్టీప్లెక్స్ గా మారకముందు
పెదవుల వెనకా నలిగిపోయేదే
అందరి మది కోరుకున్న తియ్యదనం.
చూపులతోనే కరిగే
దూదిపింజ సొగసులది
తన చూపులతో
ఎందరి ప్రేమను గెలుచుకుందో.
మనసుల ఆనందాల తాలూకు
తీపి జ్ఞాపకాలన్నీ
ఒక చోట పోగేసినట్లు
మైమరపించే మృదు మధుర ఆస్వాదన.
ఒకప్పుడు
వీధి మొదట్లోకి వచ్చిన తన రాక సవ్వడి
చిన్నారుల నిద్రను సైతం పరిగెత్తించి
తన చుట్టూ చేరేలా నిలవడమే కాదు
తనకై ఎదురు చూసేలా ఉండేది.
నేడు
ఎన్నెన్నో రకాల మిఠాయిలు
అందుబాటులోకి వచ్చాక
పిల్లలెంతో ఇష్టపడిన
పీచు మిఠాయి వెనకబడి
పులుముకున్న రంగుల హంగులతో
కాటన్ క్యాండీగా
వెన్నెల వెలుగులు వెలుగుతున్నా
ఆ తియ్యటి వెలుగులు
నాకు సరిపడవంటూ
దూరముంటున్నాయి కొన్ని తీపి బతుకులు.



**-శ్రీలతరమేశ్ గోస్కుల**
70139 43368

## మది వేసిన చిందులు

పిల్లల కిష్టం
పెద్దల కిష్టం
తీయ తీయని పీచుమిఠాయి
రోజా రంగుల పీచుమిఠాయి
ఒకప్పుడు అది వాసికెక్కినదోయి
అర్ధణా ఇస్తే
తేలూ సైకిలూ మోటారుబైకూ పువ్వూ
స్టారూ పాపా పామూ
ఎన్నో ఆకారాలతో ముంజేతికి ఎక్కి
డాన్సులు చేసేది పీచుమిఠాయి
గంటలు గణ గణ శబ్దమైతే
ఎక్కడి పిల్లలు అక్కడే మాయం
పీచుమిఠాయి దగ్గరే అంతా హాజరు
ధనిక పేద భేదం లేక
అందరు తినే పీచుమిఠాయి
కొనివ్వలేదని బుడిబుడిరాగాలు
తిన్నతర్వాత నోరంతా ఒక్కటే ఎరుపు
ఒకరికి ఒకరు చూపించుకొంటూ
పిల్లలంతా హాయ్ హాయ్ అంటూ
ఒక్కటే గంతులు
దర్పణం యాభయ్యో
అంశం శుభసమయం
నా మది వేసెను చిందులు చిందులు.



**-కాశినేని గీతాదేవి**
9346866304

## పాతబడ్డ పుస్తకం

గిర్క బుర్కపిట్టోలే పిలుపు
పిల్లలు పెద్దలు తీపి చూపులు
పీచు మిఠాయి పీచు మిఠాయి
మళ్ళీ మళ్ళీ ఆగి ఆగి గిర్క సుర్రాయి.
పొట్ట తిప్పలకు కోటి ఉపాధులు
చుట్టూ మూగిన పిల్లలకు పొట్లాలు
సన్నగా మెరిసే దారాలు
నోట్లో కరిగిపోయే రుచులు.
బొంబాయి మిఠాయి భళే పసందు
చక్రాలు గా ఒదిగి కొత్త ఆకృతులు
ఆనాడు పంచేనాలుకలో తీపి
చిన్న కాసుకే కానుకైన చూపు
జొన్నలకూ వడ్లకూ మారకం
పిల్లల కళ్లలో ఆనందం
కార్పొరేటు గద్దలు
పిల్లల కోళ్ళను మింగినై
చిన్న వర్తకం
పాతబడ్డ పుస్తకం.



**-ఏదెల్లి రాములు**
9494800454

## తీపి జ్ఞాపకం

బాల్యం అంటే జ్ఞాపకం
జ్ఞాపకం అంటే బాల్యం
ఇదో విడదీయలేని సంబంధం
మాటలకందని అనుబంధం
మధుర స్మృతుల మకరందం
ఒక్కసారి బాల్యంలోకి తొంగిచూస్తే
గిర్రున తిరిగే ఎన్నెన్ని
అనుభవాల అనుభూతులో
కిర్రు కిర్రు మంటూ
చెక్క గిరుక చప్పుడు వస్తే చాలు
బారులు తీరే దోస్తులు ఎందరో
బూర్ మిఠాయి అని
పొట్లం కట్టిన బొంబాయి మిఠాయి అని
చేతికి గడియారం చుట్టిన
ఆ పీచు మిఠాయి
తీపి జ్ఞాపకం అద్భుతం
ఆ బాల్యం ఒడిలో
ప్రతి సంఘటన ఓ సంబరం
ప్రతి రోజు సంతోషాల సమాహారం
ఆ చప్పుడు
ఎప్పుడెప్పుడు వస్తుందా అని
మళ్లీ ఎదురుచూపులే..
సంతోషాల ముంగిట్లో.



**-డా.రానవేయిన రమేష్**
9849294694

## ప్రేమలు పంచే మిఠాయి

పీచు మిఠాయి
పిల్లలకూ పెద్దలకూ పసందైన మిఠాయి
పళ్లు లేకున్నా పర్వాలేదు
నములనక్కరలేదు
నోరూరించి నోట్లో కరిగే
బూరు బూరు దూది
గాలిలో తేలిపోయే మిఠాయి.
ప్రపంచమంతా ప్రసిద్ధి
కళ్ల ముందే తాజా తాజాగా
తయారయే మిఠాయి.
అమెరికాలో కాటన్ క్యాండీ
బ్రిటన్లో క్యాండీ ఫ్లాస్
ఆస్ట్రేలియా లో ఫెయిరీ ఫ్లాస్
పీచు పదార్థాల మిఠాయి
అందరికీ ఆరోగ్యం
మధుమేహానికీ మంచి మిఠాయి.
రంగు రంగుల మిఠాయి
బండి మీద జోరుగా అమ్మే వీధి మిఠాయి
పరిమాణం పెద్దగా వుండే
నోట్లో పడితే కొంచెమాయె
ఇట్టే ఇష్టమాయె
రంగులు కలపని మిఠాయి మంచిదాయె.
అంగడిలోనూ ఆటస్థలంలోనూ
జాతరలోనూ సంతలోనూ
సర్కసూ పట్నమూ పల్లెలూ
అంతటా హాట్ హాట్ గా అమ్మే మిఠాయి.
ఎన్ని రకాలుగా మిఠాయిలున్నా
పుల్లా రెడ్డి మిఠాయి కన్నా
పుల్ల మిఠాయే మిన్న
సంతోషాలనూ ప్రేమలనూ పంచే మిఠాయి
డ్రమ్ లో యంత్రం గిరా గిరా
బయటికి వచ్చే బుర బరా
సాలీడు గూడు సన్నని దారాలు
చూస్తుంటే భలే తమాషా.



**-డా.భూంపల్లి కేశవరెడ్డి**
9848473099

## తీపి గురుతులు

బూరు మిఠాయి
పీచు మిఠాయి
బళ్ళకు వెళ్ళేటప్పుడు
బూరు మిఠాయి బండివాడు
బండికి కట్టిన గంట మోగిస్తూ
పిల్లలందరినీ తన చుట్టే ఆడిస్తూ
యంత్రాన్ని గిర గిరా తిప్పేస్తూ
పుల్లకు చుట్టేస్తూ
రంగేసిన మిఠాయి చేతికిస్తుంటే
ఆశ్చర్యంగా ఆ యంత్రం వైపే చూస్తూ
చప్పరించకుండానే
కరిగిన మిఠాయి మింగేస్తూ
తీపి మిఠాయిలా కరిగిపోయిన బాల్యం.
మిఠాయి వాడు లాగే బండి
వెనుక బాధల బతుకు బండి
తెలువని బాల్యం
గడచిన బాల్యంలో
తీపి గురుతులెన్నో!
పీచు మిఠాయి
నింపిన ఆనందాలెన్నెన్నో!!
నేటి మేటి పీచు మిఠాయి
రంగులేసుకున్నా
నాగరికంగా ముస్తాబైనా
ఆనాటి పీచు మిఠాయి
రూపం మరువలేను
తీపి గురుతు పోగొట్టుకోలేను.



**-జె.నరసింహారావు**
9490128690

## డిసెంబరు 7 వ తేదీన సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కవితలు

- సంపాదకులు



## వీర జవాన్

అవ్వచేతి బువ్వతిని
అరచేతితో తుడుచుకుని
రాత్రనక పగలనక
కాయకష్టం చేసినావు.
పుస్తకాలు చేతబట్టి
గుడ్డిదీపంలో సదివినావు
పట్నమెల్లి పదోతరగతి
పరీక్షరాసి పాసయ్యావు
అది చాలక శిక్షణంటూ
ఆర్మీలో చేరినీవు
దేశానికి రక్షకుడిగా
వీరజవానువయ్యావు.
దేశంకోసం నేనంటూ
నాదే ఈ దేశమంటూ
ఎండలోన వానలోన
వణికించే చలిలోన
ముళ్లలోన రాళ్లలోన
కారుచీకటి అడవుల్లో
గుట్టల్లో కొండల్లో
తిరిగి తిరిగి వేసారి
శత్రు గుండెలు చీల్చినావు
దేశాన్ని కాపాడినావు
వీరమరణం పొంది నీవు
అమర జవానువయ్యావు
మేమంతా నిన్ను చూసి
గర్వంతో పొంగిపోయి
నీ ఆత్మ శాంతి కోసం
శ్రద్ధాంజలి అర్పిస్తూ
నినుకన్నా ఈ భూమికి
అంకితమొనరిస్తున్నాం
జయ జయ ధ్వనులతో
జైజవాన్ అంటూ కీర్తిస్తున్నాం.



**-గుండవరం ప్రభాకర్ రావు,**
99492 67638

## వందనం

ఉత్తుంగ హిమనగ సానువుల్లో..
గడ్డకట్టే మంచుకొండల్లో
హిమాలయానికన్నా
ఎత్తైన ఆశయంతో
గడ్డకట్టినమంచుకొండకన్నా
దృఢ సంకల్పంతో
కరడుగట్టిన ముష్కరులను
సంహరించే సింహగర్జన.
ప్రతినిత్యం
ఫిరంగుల తుపాకుల కాల్పులమోత
ప్రతిక్షణం మృత్యుదేవతకు ఎదురు నిలిచి
రక్తపుటేరులు ప్రవహిస్తున్నా
గాయాలనొప్పులు బాధ పెడుతున్నా
నీ దేశ రక్షణ కోసం.
నీ కుటుంబాన్ని త్యాగం చేసి
కంటిపై కునుకు లేకుండా
నిద్రాహారాలుమాని
బాధలన్నీ పంటి బిగువున భరిస్తూ
చిరునవ్వుతో మృత్యుదేవత కు
స్వాగతం పలుకుతూ.
నీ జాతి భద్రంగా నిద్రపోవడానికి
నీ దేశ ప్రజలు
నిబ్బరంగా ఊపిరి పీల్చుకోవడానికి
నీ దేశం గర్వంగా తలెత్తుకుని నిలవడానికి
వెలకట్టలేని నీత్యాగపు
దీక్షా దక్షతలే ఈ దేశానికి రక్ష.
ఓ వీర సైనికుడా
ఏమిచ్చి నీరుణం తీర్చుకోను
నీనెత్తుటి వీర సిందూరం
నా నుదుటన దిద్దుకొని
నీ సాహస గీతాన్ని
నా మది నిండా నింపుకొని
నీ విజయగాథలను
గళమెత్తి కీర్తించి
దేశమాత సేవలో పునీతమైన
నీ పరమ పవిత్ర పాదాలకు
శిరసువంచి
నమస్కరించడం తప్ప
నేనేమివ్వగలను.



**-త్రివిక్రమ శర్మ,**
9000392707

## మృత్యుఘోష

నలభై రెండు మృతదేహాలు
కాశ్మీరు కన్నీటి సంద్రం
ఎర్రని రక్తం
ఎన్నాళ్లీ మృత్యు ఘోషని తీవ్ర ప్రశ్న
చెల్లాచెదురైన అవయవాలు
ఎవరెవరివో తెలియక
కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతం
ఎండకు ఎండి
వానకు తడిచి
చలికి వణికి
నిద్రకు ఓర్చి
గుర్తొచ్చిన మమతలకు
బలవంతపు వీడ్కోలు
ఏండ్లకేండ్లు ఎన్నో అవస్థలు
అవస్థలన్నీ కుటుంబానికి
అమరులై అందరికీ ఆదర్శం
దేవుళ్లను కొలిచేవారిని
దేశంకోసం పోరాడేవారిని
దేవుడు చల్లగా చూడాలి కదా!.
ఒక్కరోజు కాదు
ఒక్క నెల కాదు
ఒక్క సంవత్సరమూ కాదు!!
తరాల తరబడి తప్పించే మార్గమే లేదా?
ఎవరిదైనా ప్రాణమే!
ప్రాణాలు నిలబెట్టే ఆలోచన చెయ్యాలి గదా!!
ప్రాణానికి ప్రాణం
దాడికి ఎదురుదాడి
ఎప్పుడూ కాదు పరిష్కారం
దేశాలు విడిపోతున్నాయ్
రాష్ట్రాలు వేరుపడుతున్నాయ్
చిన్న జిల్లాల ఏర్పాట్లు కూడా
చురుకుగా సాగుతున్నాయి
పట్టువిడుపులుంటేనే ప్రాణాలు నిలబడతాయి
దేశాలు వేరైనా
రాష్ట్రాలు వేరైనా
ప్రపంచమంతా
ఒక్కటే కుటుంబం అనుకున్నప్పుడే
శాంతి పవనాలు వీస్తాయి
స్వార్థ భావన మరచి
పరహితం కోరినప్పుడే
మనసుకు ప్రశాంతి
మెదడుకు విశ్రాంతి.



**-అరుణ జ్యోతి,**
9966181561

## త్యాగధనుడు

ప్రాణమున్న ఇనుప కంచె
అభయమిచ్చే శక్తి
అనుక్షణం పహారా
మహనీయుడు సైనికుడు.
కుటుంబ బంధాలు విడిచి
పిల్లా పాపలను మరిచి
కంటి నిండ నిదురకనక
జనులందరు తనవాళ్లుగా
ప్రజ క్షేమము చిరునవ్వుగ
తనువును మనసును ధారవోయ
తపన జూపు త్యాగ ధనుడు.
ఎండా వానకు అదరక
ఎముక కొరుకు చలికి జడక
బాంబుమోతలకు
తూటాలకు
తుళ్ళిపడక
బెదరక
శత్రువుకెదురొడ్డి సాగి
దుర్భేద్యంగా నిలిచి
భరతమాత సేవజేయు
వీరుడతడు
ధీరుడతడు
శూరుడతడు
మాన్యుడతడు
అతడే సైనికుడు
మనందరి దేవుడు.



**-ఎం. జగదీశ్వర్**
9494817919

## వీర సుతుడు

కం. భద్రత కర్తవ్యమనుచు
నిద్ర మరచి సైనికుండు నేర్పున గాయన్!
చిద్రమవగను శరీరము
ముద్రను వేయగను దేశ ముద్దుల సుతుడై!

శత్రువులకు సింహమగుచు
పుత్రుడవగ భరతమాత మెచ్చిన విధమున్!
చిత్రము సైనిక ధైర్యము
నేత్రములే అస్త్రములుగ నిలబడి గెలువన్!.



**-ధర్మపురి వెంకటేశ్వరు**

## హృదయస్పందన

వైరి గుండెల చప్పుడు వినేందుకు
నీ గుండె ఎన్నిమార్లు మౌనం వహించిందో?
ఎన్ని గుళ్ళకు ఎదిరి నిలిచేందుకు
నీ గుండె ఎన్ని రాత్రులు నిదురమానిందో
నీ గుండె చప్పుడు
నేను నిదురపోలేదు
నిదురపోను అంటూ భరోసా ఇస్తే
ఎంతమంది నీ వల్ల
గుండెలపై చెయ్యేసుకుని
కలత లేని నిదుర పోతున్నారో?.
సైనికా!
నీవు లేక బ్రతుకే కాదు
రేపన్నదే లేదు మాకిక!
అమ్మ రుణం తీర్చాలంటే
అమ్మకే అమ్మగా పుట్టాలంట!
నీ రుణం తీర్చాలంటే
ఏ అమ్మ నీకు అమ్మగా పుట్టాలో
విధికే తెలియదంట!
మా ఆయుష్షు
మా ఆరోగ్యం
నీ భిక్షలే!
ఏ జన్మకూ తీర్చలేని రుణమిది
జన్మంటూ వుంటే
నీకు వారసులమై పుడతాం
ఈ జన్మలో భగవంతుడిచ్చిన
బంధువు నీవని
నీ పేరునే నిత్యం దీపం పెడతా!!!
విజయుడవై
యశస్వివై
వర్థిల్లు సైనిక సోదరా!
నువు చిందించే చెమట వాసన
ఈ మట్టి
ఈ గాలి
నాలో శ్వాసగా నడయాడుతుంటాయి.
నువు చిందించే నెత్తుటి చుక్కలు
నుదుట తిలకంగా దాలుస్తూ
జాతీయ పతాకం
నిను తలచుకుని విశాలంగా
గుండె తెరుచుకొని
రెపరెపలాడుతుంది ఎప్పుడూను!
ఏడాదికో తేదీ సైనిక దినోత్సవం!
నీవిచ్చే రక్షణతో
జాతికెన్నడూ ఆనందోత్సవం!!
ఒక్క రోజే కాదు
అనుక్షణమూ నీదే!
అల్లూరికి వారసుడా!
భగత్ నెత్తుటిని నీలో
జీర్ణించుకున్న భరత పుత్రుడా!
నీకు అనంతకోటి జేజేలు!!
నీడలా నీకు తోడుంటాం!
నీ వల్ల కొనసాగుతున్న
మా గుండెల చప్పుడు సాక్షిగా
నీ త్యాగాన్ని విస్మరించం!!!
వందనాలు సైనికా
వర్థిల్లు నీవు సైనికా!!!



**-పుప్పాల కృష్ణ చంద్ర మౌళి**
9437747522

## సైనికా!వందనం!!

మంచు పర్వతాలలో
పగలనక
రేయనక
దేశ రక్షణకే నీవు
జీవితాన్ని అంకితం చేసిన మహనీయ.
ఎల్లవేళలా భరతావని రక్షకుడా
ఓ వీర సైనికా
కాపాడే దేశ భక్తుడా.
వీర సైనికా
దేశ శక్తి నీ హృదయంలో అంతర్భాగం
జనం కోసమే త్యాగాన్ని చేసే
మహనీయ దేశభక్తికి
నీవే నిలువెత్తు నిదర్శనం.
భార్యాబిడ్డలను వదిలేసి నీవు
మంచు కొండల్లో నిలిచిన వాడివి
దేశభక్తికి సంకేతం నీవు
ప్రాణాలను లెక్క చేయక
తీవ్రవాదాన్ని ఎదుర్కొనే వాడివి
ఓ వీర సైనికా!
వందనం నీకే
దేశభక్తి నీలో జాలువారుతుంది
శత్రు రాజులను ఎదుర్కొనే
శక్తిమంతుడివి నీవే
వీర సైనికా!
వందనం నీకే
జై జవాన్ అంటూ
రాత్రింబగళ్లు కొలుస్తాం
నిన్నే ఓ వీర సైనికా!.
నీ త్యాగం వృధా పోదు
నీ సేవలు మరపు రావు.



**-సిహెచ్ ఆంజనేయులు,**
7702538453



## ఓ వీర సైనికుడా !

సైనికుడా
ఓ వీర సైనికుడా..
శత్రువుల పాలిటి సైనైడా !
హిమాచలం చేరినావు
హిమశిఖరాన్నెక్కినావు
ముష్కరులను మట్టుబెట్టి
మాతృభూమి ఋణం తీర్చినావు
జన్మంటే నీదే
మరణమంటే నీదే!.
పుట్టినంతనే శత్రువునే తలచినావా
కేరింతలు మరచి హూంకారం నేర్చినావా?
నీ రుధిరంతో హిమనగం ఎర్రనాయె
ఆ మంచే మరిగి జ్వాలాజలమై ప్రవహించె
వీరత్వమంటే నీదే
త్యాగమంటె నీదే!.
మాతృమూర్తి గుర్తుకొస్తె
యుద్ధతరుణమని భావించావా ?
అర్థాంగి గుర్తుకొస్తె
శత్రువులను దునుమాడావా ?
నీ ధర్మం
నీ త్యాగం
నీ నీతి
నీ నిరతి
ఉరుముకి సైతం ఉద్రేకం పుట్టించింది
గాలికి సైతం గగుర్పాటు కలిగించింది
నువ్వే ఓ దీప్తి
నువ్వే మా స్ఫూర్తి!!.



**- వై. మంజులత,**
9396983346

## ఇలా జరగాల్సిందే!

(కథ)

"డాక్టరు గారు ,డాక్టరు గారు

మా ఆయనకేమయిందో ఒకసారి చూడండి.నిన్నటి నుండి అదోలా ప్రవర్తిస్తున్నారు"అంటూ డాక్టరు రామనాథాన్ని బ్రతిమాలింది కమలాబాయి.

"ఇదుగో !వస్తున్నా"అంటూ దగ్గుకుంటూ డాక్టరు రామనాథం."ఏమైంది రంగనాథానికి?బాగానే వుండేవాడు కదా!ఏమైందోయ్ రంగనాథం"అంటూ రంగనాథాన్ని పలకరించాడు డాక్టరు రామనాథం.

రంగనాథం డాక్టరు మాటలను వినిపించుకోకుండా పిచ్చి చూపులు చూడసాగేడు.

"ఇదేవరస డాక్టరుగారు!ఏమీ మాట్లాడరు.ఉలుకుపలుకు లేకుండా అలా దిక్కులు చూడడం,అప్పడప్పుడూ అరవడం,తనలోనే తాను మాట్లాడుకోవడం,ఏవరినో

"చంపెస్తాను!నిన్ను బ్రతకనివ్వనని "ఏవో పిచ్చిగా

మాట్లాడు తున్నారు"అని కమలాబాయి డాక్టరు కు చెప్పింది.

"అలాగా!సరే చూస్తాను"అంటూ రంగనాథాన్ని పరీక్షచేయబోయాడు డాక్టరు.

అంతే!ఒక్కసారిగా"ఏయ్!ఏవరు నువ్వు నిన్నెవరు పంపారు నన్ను చంపమని,ఆ

చెలమమ్మేనా!? నిన్ను,దాన్ని వదిలిపెట్టను"అని అరుస్తూ డాక్టరు కాలరు పట్టుకున్నాడు

రంగనాథం.డాక్టరు బలమంతా ఉపయోగించి విడిపించు కున్నాడు.ఇకలాభం లేదనుకొని ఒక మత్తు ఇంజక్షనిచ్చి పడుకో పెట్టాడు.

"చూడమ్మా!ఇదేదో తిరకాసు కేసులాగుంది,ఇప్పుడే ఇంజక్షను చేశాను కదా!మరో రెండు గంటలు వరకు తెలివిరాదు.నువ్వేమి ఆందోళన పడకుండా రంగనాథం గురించి వివరంగా నాకు చెప్పు.అతని దినచర్య ఏమిటి?ఎన్నాళ్ళనుండి ఇలాప్రవర్తిస్తున్నాడు అన్ని చెప్పు"కమలాబాయిని ఆడిగాడు డాక్టరు.

కమలాబాయి చెప్పడం అరంబించింది."ఉదయం ఆరుగంటలకే లేస్తారు.వెంటవెంటనే తన నిత్యకృత్యాలు పూర్తి చేసుకొనిఆ టీవి కి అతుక్కుపోతారు.ఇచ్చిన కాఫీకప్పు అలానే వుంటుంది.చానలన్ని మారుస్తుంటారు.టిఫినుకి రమ్మని పిలిచినా రారు.నేనే బలవంతంగా తినిపిస్తాను.మధ్యాహ్నం బోజనానికి ఇదే తంతూ.ఏదో తిన్నాననిపించి లేచి మళ్ళీ టీవీ ముందు ప్రత్యక్షం.మరో వ్యాపకం ఉండదూ.రాత్రి తొమ్మిది వరకు ఆ టివి నుండి కదలరు.టీవి చూస్తున్నంతసేపూ మరోమాట లేకుండా తదేకంగా అలా నిమగ్నమయిపోతారు.రాత్రి నిద్రలో కూడా మధ్యలో లేచి

"చంపెస్తాను!ఆపుతావాలేదా?

ఇంకెన్నాళ్ళు నడుపుతావ్రా"అంటూ ఏవేవో కలవరింతలు.ప్రొద్దున లేచిం తరువాత మళ్ళీ యధాప్రకారం"అంటూ చెప్పింది కమలాబాయి.

"ఇంతకీ ఆ టీవిలో ఎ ప్రోగ్రాములు ఎక్కువగా చూస్తాడు."అని డాక్టరు అడిగాడు.

"అన్ని టీవి సీరియల్సే !ఏ ఒక్కటి విడిచి పెట్టరు.అడ్వర్టయిజులు వచ్చినప్పుడు ఇంకో చేనల్లో కి

మార్చేస్తారు.అలా ఏ సీరియలు విడిచి పెట్టరు.కరంటు పోతే తప్పు!అప్పుడు కాలుకాలిన పిల్లిలాఅటు ఇటు తచ్చాడుతూ ఆ సిరీయల్లో ఏం జరిగింటుందోనని ఒకటే కంగారు పడిపోతుంటారు"అంతా వివరంగా చెప్పింది కమలాబాయి.

"నువ్వేమీ చూడవా!"అని కమలాబాయిని అడిగాడు డాక్టరు.

"అయ్యో!అంత తీరుబాటు నాకెక్కడిందండి.ప్రొద్దున లేచింది నుండి మళ్ళీ రాత్రీ పడుకునేదాక ఈయన సేవలతోనే సరిపోతుంది.ఎప్పుడైనా కొంచెం

తీరిక దొరికితే ఎ పాటలకార్యక్రమమో చూస్తాను".

"సరేనమ్మా!ఇద ఆ సీరియల్ల ప్రభావమేమోనని నా కనిపిస్తుంది.నేను చెప్పినట్లు చెయ్యి "అని కొన్ని సూచనలు చెప్పాడు.

అవేమిటంటే....1.టివి రిమోటును దాచెయ్యడం

2.అప్పడప్పుడూ టీవి ప్లగ్గు తీసేయడం.

3.కావాలని అతను చూస్తున్నప్పుడు వేరే కార్యక్రమం పెట్టడం.

4.బజారుకని పనులు పురమాయించడం.

5.పుస్తకాలు చదవమనడం.

పై పంచసూత్రాలను పాటించి

ఒక నెల రోజులు తరువాత రంగనాథాన్ని తీసుకొని రమ్మని

వాళ్ళని పంపేశాడు డాక్టరు.

నెలరోజులు కాదు కదా వారంరోజుల్లోనే రంగనాథాన్ని

మళ్ళీ తీసుకొచ్చింది కమలాబాయి డాక్టరు దగ్గరికి.

తనతోపాటు మరో ఇద్దరి తోడుతో రంగనాథాన్ని తాళ్ళతో కట్టేసి మరి తీసుకొచ్చింది.

"డాక్టరుగారు!మీ చిట్కాలేవి పనిచేయలేదు .మరింత ఘోరంగా తయారైంది పరిస్తితి.

ఏంచెయ్యమంటారో?"అని కమలాబాయి డాక్టరుతో మొరపెట్టుకుంది.

డాక్టరు ఏంచెప్పాలో తోచక తలపట్టుకు కూర్చుండిపోయాడు.



**-దోసపాటి వెంకటరామచంద్రరావు**
7780594995

## మినీ కవితలు

### దండం పెట్టు

చలేస్తుందని కాదు
నిండా గొంగళి కప్పుకున్నది
ఈ వెచ్చదనాన్ని దానం చేసిన
ఆ గొర్రెపిల్ల కాళ్ళకు
దండం పెడదామని

### అమ్మ శబ్దాలు

నాలుగు వేదాలను కలిపి
గట్టిగా ఉచ్చరించాను,
అన్ని శ్లోకాలనిండా అమ్మ శబ్దాలే
ఓంకారం సైతం పసిపాపై
అమ్మ చాటున ఆడుకుంటోంది

### కథానాయకుడు

గుండె గాయాల్ని
కన్నీళ్ళతో కడుగుతాడు
రోదించే కళ్ళకు
ఓదార్పు లేపనాలవుతాడు
కరుణశ్రీ కావ్యానికి
కథానాయకుడు దొరికాడు

### చాలా ఖరీదు

నెమలిపించం నాకిష్టం
దాని దేహంనిండా
వజ్రాల కిరీటాలు
ఖరీదు మాత్రం
అమ్మ చిరునవ్వంత



**-డా. కె.జి. వేణు,**
98480 70084

## కాలం చేతిలో జీవితం

నేను నా దగ్గర లేనప్పుడు
అందముగా అనిపించి
నన్ను నాకు ఇచ్చాక
మోసంగా కనిపించావు.
కాలం ప్రశ్నగా మారేముందు
తను వ్యసనమై,
తనకు వశమయ్యాక
ఆడే ఆటే జీవితం.
మనసు నమ్మకంగా
తియ్యగా చెప్పే
పచ్చి అబద్ధం
మరచిపోయినని ఏమార్చడం.
రాత్రి అంటే భయం
కల నన్ను ఏడిపిస్తుందని
పగలు అన్నా భయం
కళ్ళను నేను ఏడిపిస్తానని
మనసును హత్య చేసి
మనిషిని విడిచిపెట్టావు.
జీవితం బలికాబడి
బతుకు సూన్యం
లోకం అంటే భయమే
గుట్టుగా కలకంటాను
మనసు అంటే ప్రేమ
కలను గుట్టుగా దాచుకుంటాను
నిచ్చెన అవసరం లేని స్వర్గం
అరచేతిలో అమరిన అదృష్టం
సిగ్గు అవసరం లేని భావజాలం
సిద్ధంగా సమకూరిన అంతర్జాలం.



**-చందలూరి నారాయణరావు**
సెల్..9704437247

## నాన్న

అతడే...
గుండెల్లో
పురిటి నొప్పులు భరిస్తూ
నిద్రలేని రాత్రులెన్నో గడిపిన నిశాకరుడు
పచ్చిగా ఉన్న హృదయానికి
వెచ్చని ఓదార్పునిస్తూ
ఎదలో సమస్యల సునామీని
తీరం దాటకుండా
కంటి కొలుకుల్లో కవాటమేసి
మనసులోని బాధలు
విచ్చుకత్తులై గుచ్చుతున్నా
మునిపంటి కింద నొక్కి పట్టి
మెదడులోని
సన్నని నరాలు చేసే
ఆర్తనాదాల అలజడులతో
రౌద్ర నాదంతో గతి తప్పిన
రుధిర ప్రయాణంలో...
ఆందోళనలో ఉన్న మస్తిష్కాన్ని ఊరడిస్తూ
ఆక్రందనలు అవధులు దాటినా
పెదాలపై
చెరిగిపోని చిరునవ్వు ముద్రవేసిన చుక్కాని



**-మాధవ్ గుర్రాల**
94926 48887

